


# సినిమా-బజార్

www.cinemaabazar.com
Telugu Cinema Daily e Paper




ఎడిటర్: చిక్కవరపు రాంబాబు | Cell: 8019014080 | rambabumediahouse@gmail.com | ఆదివారం 04- ఫిబ్రవరి- 2024








## RAMBABU MEDIA HOUSE

Complete Cinema Package

WITH BEST PRICE

POSTER DESIGNINGS
POSTERS PRINTING
PHOTO CARDS PRINTING
HOARDING (AP)
BUS ADDS
BUS SHELTERS
AUTO ADS
THEATER STANDEE
LOLLI POPS
FLEX PRINTING
METRO PILLER PUBLICITY
BIG SCREENS
DIGITAL PROMOTION
PRINT MEDIA PROMOTION
MOVIE ( PRO )
FILM DISTRIBUTION
OTT & ATT BUSINESS
OVERSEAS BUSINESS
OTHER LANGUAGE BUSINESS
TELUGU TO HINDI, TAMIL, KANNADA, MALAYALAM



rambabumediahouse@gmail.com
Ph: 8019014080
Office: # 8-3-1113/2B,Kesavanagar, Srinagar Colony, Hyderabad -73

DIGITAL SCREENING ASSISTANCE

SANDHYA MOTION PICTURES
URVASI

CG - VFX
MOTION TEASER
DI - COLOUR GREDING
MATT PAINTINGS
2D - 3D WORKS
WIRE REMOVAL
GREEN MATT STUDIO
EDITING
LYRICAL SONGS
SHORT FILMS
PHOTO SHOOT
TRAILERS
TITLES & BANNER ANIMATION
DUBBING
TELUGU, TAMIL, HAINDI, MALAYALAM, KANNADA
SOUND EFFECTS
5.1 MIXING
BACKGROUND MUSIC
SONGS
MOVIE SUBTITLES
TELUGU, HINDI, TAMIL, KANNADA, MALAYALAM




www.cinemaabazar.com

# సినిమా-బజార్

Telugu Cinema Daily e Paper




ఎడిటర్: చిక్కవరపు రాంబాబు | Cell: 8019014080 | rambabumediahouse@gmail.com | ఆదివారం 04- ఫిబ్రవరి- 2024


## స్టార్ ప్రొడ్యూసర్ దిల్ రాజు చేతుల మీదుగా చైతన్య రావ్ "షరతులు వర్తిసాయి" సినిమా టీజర్ రిలీజ్



చైతన్యరావు, భూమి శెట్టి జంటగా నటించిన చిత్రం 'షరతులు వర్తిస్తాయి'. కుమార స్వామి (అక్షర) దర్శకత్వం వహించిన ఈ చిత్రాన్ని స్టార్ లైట్ స్టూడియోస్ బ్యానర్‌పై నిర్మించారు. అన్ని కార్యక్రమాలు పూర్తిచేసుకున్న ఈ సినిమా థియేట్రికల్ రిలీజ్‌కు సిద్ధంగా ఉంది. 'షరతులు వర్తిస్తాయి' చిత్రం టీజర్ విడుదల కార్యక్రమం శనివారం హైదరాబాద్‌లో నిర్వహించారు. ముఖ్యఅతిథిగా అగ్ర నిర్మాత దిల్ రాజు హాజరు కాగా, దర్శకుడు వేణు ఊడుగుల, తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ సంచాలకుడు మామిడి హరి కృష్ణ అతిథులుగా పాల్గొన్నారు.

## వినూత్న కథతో 'ముఖ్య గమనిక'



అల్లు అర్జున్ కజిన్ విరాన్ ముత్తంశెట్టి హీరోగా నటిస్తున్న చిత్రం 'ముఖ్య గమనిక'. వేణు మురళీధర్ దర్శకుడిగా పరిచయ మవుతున్నాడు. లావణ్య కథానాయిక. రాజశేఖర్, సాయి కృష్ణ నిర్మించారు. శనివారం ఈ చిత్ర ట్రైలర్‌ను నిర్మాత బన్నీ వాసు విడుదల చేశారు. ఈ నెల 23న సినిమాను విడుదల చేస్తున్నామని నిర్మాతలు తెలిపారు. ఈ చిత్రానికి సంగీతం: కిరణ్ వెన్న, నిర్మాణ సంస్థ: శివిన్ ప్రొడక్షన్స్.

## పద్మవిభూషణుడికి ఉపాసన అభినందన సభ.. హాజరైన తెలంగాణ సీఎం





మెగాస్టార్ చిరంజీవి.. హీరోగానే కాదు వ్యక్తిత్వంలోనూ నెంబర్ వన్. ఆ విషయం ఇప్పుడు దేశానికి తెలిసింది. తనకు దేశంలోనే అత్యున్నత పురస్కారం పద్మవిభూషణ్‌తో కేంద్ర ప్రభుత్వం గౌరవించిన విషయం తెలిసిందే. ఈ పురస్కారం మెగాస్టార్‌కి వచ్చిందని తెలిసి.. సినీ, రాజకీయ ప్రముఖులెందరో ఆయనని అభినందించారు.. అభినందిస్తూనే ఉన్నారు. తన మామగారికి పద్మవిభూషణ్ పురస్కారం వరించిన సందర్భంగా మెగా కోడలు ఉపాసన.. తన నివాసంలో అభినందన సభను నిర్వహించి గ్రాండ్ పార్టీ ఏర్పాటు చేశారు.ఈ అభినందన సభకు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, సినిమాటోగ్రఫీ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డితో పలువురు సినీ, రాజకీయ ప్రముఖులు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ 'చిరంజీవికి అవార్డు రావడం మనందరికీ గర్వకారణం.. ఆయనకు నా హృదయపూర్వక శుభాకాంక్షలు' అని తెలిపారు.

## మార్చిలో వస్తున్నాడు



దేశ రక్షణలో ప్రధాన భూమిక పోషించే త్రివిధ దళాల్లో ఒకటైన వైమానిక దళం శక్తి సామర్థ్యాలను, విధి నిర్వహణంలో వారు ఎదుర్కొంటున్న సవాళ్లను, దేశ రక్షణ విషయంలో రాజీలేని పోరాటాన్ని ఆవిష్కరిస్తూ తెరకెక్కించిన చిత్రం 'ఆపరేషన్ వాలెంటైన్'. వరుణ్‌తేజ్, మానుషి చిల్లర్ జంటగా నటించిన ఈ చిత్రానికి శక్తిప్రతాప్ సింగ్ హడా దర్శకత్వం వహించారు.సోనీ పిక్చర్స్ ఇంటర్నేషనల్, రినైసన్స్ సంస్థలు నిర్మించాయి. మార్చి 1న ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకురానుంది. తెలుగు, హిందీ భాషల్లో ఈ చిత్రాన్ని రూపొందించారు. టీజర్‌తో పాటు ఫస్ట్ సింగిల్ 'వందేమాతరం'కు మంచి స్పందన లభించిందని, ప్రజల్లో దేశభక్తిని ప్రోదికొల్పే చిత్రమిదని దర్శకుడు పేర్కొన్నారు. ఈ సినిమాలో వరుణ్‌తేజ్ వైమానిక దళాధికారి పాత్రలో నటిస్తుండగా, కథానాయిక మానుషి చిల్లర్ రాడార్ ఆఫీసర్‌గా కనిపించనుంది.

## బ్యాంక్ ఉద్యోగి పాత్రలో



మలయాళ మెగాస్టార్ మమ్ముట్టి వారసుడిగా కెరీర్ ప్రారంభించిన దుల్కర్ సల్మాన్. పుష్కర కాలంగా తనదైన నటనతో పాన్ ఇండియా స్థాయికి ఎదిగారు. తన తదుపరి చిత్రం 'లక్కీ భాస్కర్' ప్రముఖ నిర్మాణ సంస్థ సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ నిర్మిస్తున్నది. వెంకీ అట్లూరి ఈ చిత్రానికి దర్శకత్వం వహిస్తున్నారు. మీనాక్షి చౌదరి కథానాయిక. నటుడిగా దుల్కర్ సల్మాన్ 12 ఏళ్లు పూర్తిచేసు కున్న సందర్భంగా 'లక్కీ భాస్క ర్' నుంచి తాజాగా మేకర్స్ ఫస్ట్‌లుక్ పోస్టర్‌ను విడుదల చేశారు.


నేస్తం ఫౌండేషన్

తెలుగు సినిమా వేదిక

తెలుగు సినిమా పుట్టినరోజు వేడుకలు

2024

తెలుగు సినిమా లెజెండరీ మెమోరియల్ అవార్డ్స్

తేది: 06.02.2024, వేదిక: ప్రసాద్ ల్యాబ్, సమయం : సాయంత్రం 6.00. గం.ల నుండి

అతిథి దేవుళ్ళు



తెలుగు సినిమా సాక్షిగా సినీ ప్రముఖుల సమక్షములో సీనియర్ సినీ నిర్మాతలకు, ఆర్టిస్ట్‌లకు, పంపిణీదారులకు, ప్రదర్శనదారులకు,24 క్రాఫ్ట్‌ల సాంకేతిక నిపుణలకు, పాత్రికేయులకు ప్రశంసా పురస్కారాలు

DIGIQUEST POST - PRODUCTION STUDIO

Sukhibhava PROPERTIES

Shero HOME FOOD

DIGIQUEST CAMERAS • POST-PRODUCTION • ACADEMY • YOUTUBE

Organizers: J.V.Mohan Goud ★P.Vijay Varma ★Nallapoosalu Babji★RVN Varaprasad